REGD. NO. A. 40 విడిప్రతి 0-2-0 22-7-55 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 27 : మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 29

# 17 కోట్ల ఖర్చుతో సోమశిలప్రాజెక్టు నిర్మాణం

## ఎస్టిమేటు తయారైనట్లు రాయబారవర్గానికి ఆంధ్ర ప్రభుత్వ సూచన

## డ్యాం ఎత్తు 88 అడుగులు

### కనుపూరు, కావలి కాలువల స్కీములు కేంద్రానికి సమర్పించబడినవట

## సోమశిలకు సుందరయ్య వ్యతిరేకత!

### ఆంధ్ర మంత్రులతో రాయబారవర్గ చర్చలు

(కర్నూలునుండి టెలిగ్రాంద్వారా)

జూన్ 25 తేది నెల్లూరులో సోమశిలప్రాజెక్టుసంఘ ఆధ్వర్యాన, 26 తేది గూడూరులో ప్రజా సోషలిస్టుపార్టి ఆధ్వర్యాన జరిగిన సోమశిల ప్రాజెక్టు రైతు మహాసభలలో ఎన్నుకొనబడిన రాయబారవర్గముల సభ్యులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్వర్యాన, 20 తేది సాయంత్రం కర్నూలులో ఆంధ్ర మంత్రులను, చీఫ్ ఇంజనీర్లను కలుసుకొని, సోమశిల ప్రాజెక్టును రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన అవసరాన్నిగూర్చి నివేదిక సమర్పించారు. (నివేదికపాఠం యీ సంచికలోనే వేరొకచోట యివ్వబడింది. —సం. జ. రై.)

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్లానింగుమంత్రి శ్రీ కళా వెంకట్రావు, ఇద్దరు ఛీఫ్ యింజనీర్లు, సెక్రెటరీ గారలు రాయబారవర్గాన్ని స్వీకరించి, యీ విషయమై ఒక గంటసేపు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.



రాయబారవర్గ నాయకుడు
శ్రీ రామచంద్రారెడ్డి

17 కోట్ల ఖర్చుతో సోమశిల ప్రాజెక్టును నిర్మించుటకు ఎస్టిమేట్లు తయారైవున్నవని, డ్యాం ఎత్తు 88 అడుగుల ఎత్తుగా నిర్ణయించబడిందని రాయబారవర్గానికి తెలుపబడింది.

కనుపూరు, కావలి, కాలువల ఎస్టిమేట్లు తయారుచేయబడి, ప్రణాళికలో చేర్చుటకు కేంద్ర ప్రభుత్వానికి పంపబడినట్లు చెప్పారని తెలుస్తున్నది.

పెన్నానీటిని కేవలం నెల్లూరుజిల్లాకే వుపయోగించడానికి కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యగారు తన ఆక్షేపణను తెలియజేశాడు. అంటే సోమశిలప్రాజెక్టును వ్యతిరేకించాడన్నమాట. కాని రాయబారవర్గ సభ్యులు దానికి చక్కగా సమాధానం చెప్పినట్లు తెలుస్తున్నది. అసలు కృష్ణజిల్లా సభ్యులైన వీరు యీ రాయబారవర్గంలో ఎందుకు పోవలసి వచ్చింది?

సోమశిలప్రాజెక్టు పారుదలక్రిందకు వచ్చే ప్రాంతం విషయంలో సమగ్రముగా పరిశీలన చేయుటకు ప్రభుత్వం, రాయబార పరవర్గముకూడా నిర్ణయించినట్లు గూడా తెలుస్తున్నది.

రాయబారవర్గంలో శాసన సభ్యులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి, చెంచురామా నాయుడు, బత్తెన రామకృష్ణారెడ్డి, కమ్యూనిస్టు సభ్యులు పుచ్చలపల్లి సుందరయ్య, బస్సారెడ్డి శంకరయ్య, స్వర్ణ వేమయ్య

—3వ పేజీలో

## ఆంధ్ర భావతరంగాలు

*** మా రాజకీయ పరిశీలకుడు ***

ఈ సంవత్సరం స్కూల్ ఫైనల్ ఫలితాలు మరీ అధ్వాన్నంగా వున్నాయి. రాష్ట్రంలోని 547 పాఠశాలలనుండి 43,000 మంది విద్యార్థులు పరీక్షకు కూర్చుంటే మార్చి సెప్టెంబరు పరీక్షలలో తేలినవారితో చేర్చి 16,185 మంది మాత్రం వుత్తీర్ణులయ్యారు. యితరసంవత్సరం ఫలితంకంటె చాలాతక్కువ. నూటికి 80 మందికి పైగా పరీక్షయిన విద్యార్థులుగల స్కూళ్ళు పది అయితే, నూటికి 20కంటెతక్కువపాఠశాలలు 55 వున్నవి. ఇంతకంటే శోచనీయమైన విషయం, పాలకొల్లు మునిసిపల్ బాలికల స్కూలులో మరెవ్వరైనా ఒక్కరు పరీక్షకాకపోవడం. ఇదిగాక అభివృద్ధిపొందిన సర్కారు జిల్లాలకంటే, వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోనే ఫలితాలు మెరుగుగావుండడం గమనించదగిన విశేషం.

పరిమితిలేకుండా పాఠశాలలు పెరగడం, అర్హతగల వుపాధ్యాయులు లోపించడం, అవసరపరికరాలు లేకపోవడం, పైఅధికార్ల శ్రద్ధతగ్గడం — ఫలితాలు క్షీణించడానికి యివి ప్రధాన కారణాలుగావుంటాయి. అధ్వాన్న ఫలితాలను పొందిన పాఠశాలలపై తగినచర్య జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించడం సముచితంగావున్నది.

* * *

పేదలైన రాజకీయ బాధితులకు భూమి ఇవ్వడంలో తమకు అక్షేపణలేదని కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యగారు శాసనసభలో ప్రకటించడం అభినందించదగిన విషయం. కల్గినవారికి, రాజకీయ బాధితుల క్రింద, భూమిని కట్టబెట్టడం కూడదని సుందరయ్య వెలిబుచ్చిన అభిప్రాయంతో ఏకీభవించని వారుండరు. కడుపు కాలేవారికంటే, తను పండించబడిని వుపయోగించి కల్గినవారు కొందరు మంచి భూములు సంపాదించి వదియున్నారు. అలాంటివారు స్వచ్ఛందంగా వదలుకోడం బాగుంటుంది. ఇకముందైనా లేనివారికే ప్రభుత్వం భూములివ్వడం న్యాయంగా వుంటుంది. పేద రాజకీయబాధితులకు మంజూరు చేసిన భూములకుగూడా చిక్కులు కల్గించే తను విధానాన్ని కమ్యూనిస్టులు విసర్జించడం గూడా అవసరం.

* * *

1947 తర్వాత అభివృద్ధిచేయబడిన, క్రొత్తగా నిర్మించబడిన నీటివసరులు-ప్రాజెక్టులక్రింద అభివృద్ధిపొందిన భూములపై పన్ను వేయుటకు ఆంధ్రప్రభుత్వము సంకల్పించి బిల్లు గూడా ప్రకటించింది. 25 లక్షలపైన ఖర్చుపెట్టబడిన నీటివసరులక్రింది భూములకే ఇది వర్తిస్తుందట. అభివృద్ధి అయినతర్వాత విలువకు, కాని అభివృద్ధికైన ఖర్చుకు వున్న తేడాలో సగానికి

—3వ పేజీలో.

## అబ్బ, చీమకులుపడ్డాయి!

ఎముకల పొడి - ఎముకల జవ - సూపర్ ఫాస్ఫేట్ వేయుటకు యిది మంచిఅదను

—— స్టాకు బహుకొద్దిగా వున్నది ——

రైతులు త్వరపడవలెను

**ఆంధ్ర బోన్ మీల్ ఫెర్టిలైజర్ కంపెనీ,**

4/81 స్టోన్‌హౌస్‌పేట (సద్దవరోగ్రామ మిషను హాస్పిటల్ దగ్గర)

నెల్లూరు

ఫోన్ :: 67.

ఆంధ్ర ప్రభుత్వంవద్దకు రాయబారం ★ ★ ★

# నిర్మాణయుక్తము, బహుళ ప్రయోజనకారియైన సోమశిలను రెండవ ప్రణాళికలో చేర్పించండి!

## నందికొండప్రాజెక్టు పెన్న దక్షిణప్రాంతానికి నిరుపయోగం!

### ఆంధ్ర మంత్రులకు సోమశిల ప్రాజెక్టు రాయబార వర్గం సమర్పించిన నివేదిక పాఠం

25-6-55 తేది నెల్లూరులో జరిగిన సోమశిల ప్రాజెక్టు రైతుమహాసభ నియమించిన రాయబారవర్గం, సోమశిలప్రాజెక్టును రెండవ పంచవర్షప్రణాళికలో చేర్పించవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ, 20 తేది, పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి నాయకత్వాన, కర్నూలులో, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ప్లానింగు శాఖామంత్రులను కలసుకొని ఒక నివేదిక సమర్పించింది. ఆ నివేదికపాఠాన్ని దిగువయిస్తున్నాము. —సం. జ. రై.

మీవద్దకు రాయబారం వచ్చుటకు, సోమశిలప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను గూర్చి మీతో చర్చించి, రెండవ పంచవర్ష ప్రణాళికలో యీ ప్రాజెక్టును చేర్పించు విషయమై మీకు విన్నవించుటకు, సోమశిల ప్రాజెక్టు సంఘ ఆధ్వర్యాన, 25-6-55 తేది నెల్లూరులో జరిగిన రైతుమహాసభ మమ్ము నిర్దేశించింది.

#### సోమశిల ఆందోళన

ఇదివరకలో చాల సంవత్సరాలనుండి, నెల్లూరుజిల్లాలో నీటి వనరులను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను గూర్చి, ఎప్పటికప్పుడు, అవిభక్త మద్రాసు రాష్ట్రము, ఆంధ్ర – కేంద్ర ప్రభుత్వముల దృష్టికి తీసుక రాబడినది. ఈ విషయాన్ని గూర్చి, కృష్ణా పెన్నారు స్కీమును తయారుచేసినపుడు, మద్రాసు ప్రభుత్వం తీవ్రంగానే తీసుకున్నది. ఆ స్కీములో నెల్లూరుజిల్లాలోని ఎక్కువ ప్రాంతము, ముఖ్యంగా మెట్ట, సాగుగాని ప్రాంతాలను అందులో చేర్చింది. కృష్ణ, గోదావరి జిల్లాల పూర్తి వినియోగాన్ని పరిశీలించుటకు నియమించబడ్డ ఖోస్లా కమిటీకి ఈ విషయమై నివేదికలు సమర్పించబడినవి. ఆంధ్ర గవర్నరు శ్రీ సి. యం. త్రివేదిగారికి సోమశిలప్రాజెక్టు సంఘం తరఫున 10-1-54 తేది సోమశిలడాం ప్రదేశంలోనే మరొక నివేదిక సమర్పింపబడింది. కావలి, కోవూరు, నెల్లూరు ఆత్మకూరు, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, రాపూరు తాలూకాలకు నీటి వసతిని కల్పించుటద్వారా పెన్నానదినీటిని పూర్తిగా సద్వినియోగపరచవలసిన ఆవసరాన్ని గూర్చి అందులో వివరించబడింది. నందికొండప్రాజెక్టుతో సంబంధంలేకుండా సోమశిల ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే చేర్చవలసిందిగా మండలంలోని కొన్ని సంఘాలు, కొందరు శాసనసభ్యులు, 1954 మార్చిలో ఆంధ్ర ప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి నివేదించడంకూడా జరిగింది. సమగ్రమైన కృష్ణ పెన్నారు స్కీములో; సోమశిలవద్ద డాం నిర్మించుటవలన ఒక్క నెల్లూరుజిల్లాలో మాత్రం మెండటికారు 4 లక్షల 37 వేల ఎకరాలు, రెండవకారు 12 లక్షల 39 వేల ఎకరాల మాగాణి సాగు కాగలదని సూచింపబడింది.

#### ఆధారపడని పరిస్థితులు

సోమశిల ప్రాజెక్టుక్రిందకు రాగలదని సాగు కాగలదని ఆతురతతో ఎదురుచూడబడుచుండినది. కాని, 72కోట్లఖర్చుతో మొదటిదశ మాత్రం పూర్తిగావించుటకు ప్రస్తుతంకాంక్షించబడినది. దర్శితాలూకాలో ఏకొద్దిభాగమో తప్ప, దీనివల్ల పైన వుదహరించిన తాలూకాలన్నీ దీనిక్రిందకు రాకుండాపోతున్నవి. 122 కోట్ల ఖర్చుతో పూర్తి ప్రాజెక్టు కాంక్షించబడివుండినా, దాని వుపయోగం, పెన్నానదికి దక్షిణవైపునవుండే తాలూకాలకు, పెన్న ఆనుకుని వుత్తరానవుండే ప్రాంతానికి, ప్రస్తుత డెల్టాకు విస్తరించివుండేదికాదు.

అందువల్ల సోమశిలప్రాజెక్టుక్రిందకు వచ్చే ప్రాంతం ప్రత్యేకమైనదని, దానికి ప్రత్యేక ఆదరణ కావలసివున్నదని, అలాంటి ఆదరణ పొందుటకు అర్హమైనదని గుర్తించవలెను.

#### మద్రాసు ప్రభుత్వ అభిప్రాయం

ఖోస్లాకమిటీ నివేదికమీద మద్రాసు ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ యిలా వుదహరించింది.

"ఇ) పెన్నానదిమీద రిజర్వాయరు నిర్మాణావకాశాన్ని విరమించడం ఈ కమిటీ సూచనలలోని మరొక పెద్దలోపం. ఈ నది యొక్క సరాసరిప్రవాహపరిమితి 102T.M.Cft. కాని ఆధారపడదగిన ప్రవాహపరిమితి చాల తక్కువ. ఒక సంవత్సరం 10 T. M. Cft నుంచి వేరొకసంవత్సరం 250 T. M. Cft వరకువుంటున్నది ఇదిగాక పెద్దపెద్ద ప్రవాహం కొద్దిరోజులుమాత్రమే వుంటుంది. అందువల్ల, నది తూర్పు కనుమలువాటి మైదానంలో ప్రవేశించేచోట ఒక రిజర్వాయరు నిర్మించనిదే, యీ నీటిని వుపయోగ పెట్టుకునే అవకాశముండదు."

ఆశించే ప్రాంతంలో సగటువర్షపాతం 15-30 వదున్ల మధ్యవుంటుంది. యీ ప్రాజెక్టువల్ల పైన వుదహరించిన తాలూకాలలో సుమారు పది లక్షల ఎకరాల మొదటికారు సాగుకాగలదు. ప్రస్తుతం నెల్లూరు, కోవూరు తాలూకాలలో డెల్టా విస్తీర్ణం 1, 76, 000 ఎకరాలు. వర్షాధారంతో శతాబ్దాల పర్యంతంగా వుంటున్న చెరువులు పూడిపోయి, మిట్టతేలి, వర్షాభావంవల్లగాని, సకాలంలో వర్షాలు లేనందువలనగాని వాటి ఆయకట్టులకు సంతృప్తికరంగా పారుదల నిచ్చుటలేదు. వీటిలో పెక్కు చెరువులు నిరుపయోగంగా వున్నవి. కొన్నిమాత్రం మంచిస్థితికి తేబడినవి. పెన్నానదిలోని ప్రవాహం అనిశ్చయమై, నెల్లూరు, ఆత్మకూరుతాలూకాలలోని కాలువ పారుదల(Direct Irrigation)కు ఆధారపడరాని పరిస్థితిఏర్పడింది. లక్షఎకరాలకు పారుదల నివ్వవలసిన కనిగిరి రిజర్వాయరు, దానికి ఆశించిన వందసంవత్సరాల వయస్సులో గత 50 ఏండ్లలోనే సగంపూడిపోయింది.

#### నందికొండ నిరుపయోగం

నందికొండ (నాగార్జునసాగర్) ప్రాజెక్టు సమగ్రరూపంలో సమ్మతిపొంది దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కందుకూరు, ఆత్మకూరు, తాలూకాలలో 19లక్షల 43 వేల ఎకరాలు

#### టెర్మినల్ రిజర్వాయరు

పెన్నానది పొడవు 370 మైళ్లు; క్యాచ్‌మెంటు ప్రదేశము 19, 352 చదరపుమైళ్లు. దీని ముఖ్యమైన వుపనదులు-అనంతపురంజిల్లాలోని జయమంగళి, చిత్రావతి; కడపజిల్లాలోని కుందేరు, పాపఘ్ని, సగిలేరు, (ఇవి తూర్పు కనుమలకు పడమరవైపున వున్నవి.); నెల్లూరుజిల్లాలోని బొగ్గేరు, బీరాపేరు. ఇది నెల్లూరుజిల్లా మధ్యగాపారుతూ, రెండవ కోవూరు నెల్లూరు తాలూకాలను, ఎగువ ఆత్మకూరు తాలూకాను రెండుగా విభజిస్తున్నది. సంగం, నెల్లూరువద్దవుండు ఆనకట్టలు కనిగిరి రిజర్వాయరు (6392 మిలియన్ ఘనపుటడుగులనుండి 4767 మిలియన్ ఘనపుటడుగులకు తగ్గిపోయింది.) కు, సర్వేపల్లి రిజర్వాయరు (1339 మిలియన్ ఘనపుటడుగులు)కు, నెల్లూరుచెరువు (836 మిలియన్ ఘనపుటడుగులనుండి 800 మిలియన్ ఘనపుటడుగులకు తగ్గిపోయింది)కు నీరు సరఫరాచేస్తున్నవి. వీటిమీద పెట్టుబడి పెట్టబడిన 7 లక్షల రూపాయలకు ఎన్నోరెట్లు యిదివరకే చెల్లించింది. పెన్నానది ఆంధ్రదేశంలో ప్రవేశించినప్పుడు సముద్రమట్టానికి + 2, 000 అడుగుల ఎత్తున వున్నది. అదే, తుంగభద్ర +1,520 అడుగులు, కృష్ణ + 770 అడుగులు, గోదావరి + 180 అడుగుల ఎత్తుమాత్రమేవున్నవి. ఈ ప్రాంతంలోని నీరంతా, కొద్దిగాకూడా వృథాపోకుండా, వుపనదులద్వారా పెన్నకు మళ్ళింగా పారుతుంది. రెండు పవనాలలో వర్షపాతం 15వదున్లనుండి 30వదున్లలోగావుండినా యీనీరంతా నిల్వచేయగలిగితే, యిది పారుతున్న మెట్టప్రాంతానికి, క్షామప్రాంతానికి ఎంతో వుపయోగపెట్టుకోవచ్చు.

—తరువాత 11వ పేజీలో

### జకొస్లొవేకియ బాలబాలికలతో భారత ప్రధాని నెహ్రూ

★

రష్యా పర్యటనకు పోతూ, భారత ప్రధాని నెహ్రూ, జకొస్లవేకియా రాజధాని ప్రేగ్‌లో దిగినప్పుడు, బాలబాలికలు నెహ్రూను అఖండంగా గౌరవించారు. చిత్రంలో నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ గారలు చిన్న పిల్లలతో వుండడం చూడవచ్చు.

★



సమస్త
నేత్ర శిరోరోగములకు
భృంగామలక తైలం
★
పక్షవాతము - రక్తవాతము
కీళ్ళనొప్పులు మున్నగు
వాతవ్యాధులకు
క్షీరబల
★
రక్తపోటు - నిద్రాభంగం
శిరోభ్రమ - మనోదౌర్బల్యములకు
మహాత్రిఫలాది తైలం
★ ★ ★
డాక్టర్
సి. రామయ్యంగారు
కల్యాణాశ్రమము
నెల్లూరు.



ఆరోగ్యానికి బలానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
నరముల పటుత్వమును, కండ పుష్టిని, వీర్యవృద్ధిని కలుగచేయుటానికి
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
త్యాగరాయనగర్ మద్రాసు.17



అందాన్ని — ఆనందాన్ని
రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు - నెల్లూరు.



పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి నుండి మిమ్మల్ని విముక్తి చేస్తుంది. దిగులుపడవద్దు. పాకం మందు రూ. 8-12-0 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మా కేశవులు కుమారులు)
నెల్లూరు




ఒకరి వినోదం మరొకరికి విభ్రమం!
'వదినె' లో నాగేశ్వరరావు, సావిత్రి

చిత్రజగత్ : మల్లార్

# ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం. జ. రై.

**కె. వి. శర్మ. గూడూరు.**

ప్ర: శ్రీమతి వరలక్ష్మి అంటే కన్నతల్లి వేషం వేసిన ఆమె— "అంతేకావాలి" చిత్రములో పెళ్లికాని యువతి వేషంవేసి కన్యగా కనిపించడానికి చాలా శ్రమ పడింది. పావడ కట్టినంతమాత్రాన తల్లి — కన్యగా కనిపిస్తుందా? మాలతి, లక్ష్మీ కాంతంకూడా తల్లుల వతలే వేస్తున్నారు కాని కన్యలవలెమాత్రం లేరు. తల్లుల్ని కన్యల వేషాలకి బుక్ చేసి ప్రేక్షకుల్ని "ఫూల్స్" ని చేద్దామనుకున్న ప్రకాశరావుని ఏం చెయ్యాలి?

జ: కుక్కతోక వంకర తియ్యడానికి ఎవరి తరం? ప్రకాశరావు ఏంచేస్తాడుపాపం. ఆ మాత్రపు ఇంగితం వరలక్ష్మికి వుండాలి కాని!

◆ ◆ ◆

**వి. వెంకటకృష్ణయ్యగుప్త, నాయుడుపేట**

ప్ర: భరణీ పిక్చర్స్‌వారు "చింతామణి" చిత్రాన్ని నిర్మిస్తున్నారుకదా. చింతామణిగా భానుమతి నటిస్తుందని తెలుస్తోంది. చింతామణిగా భానుమతి నటించలేదని అంటాను. మీరేమంటారు?

జ: ఇది భానుమతి చిత్రం. చింతామణి పేరుతో చింతామణిని నిర్మించినా సరే లేక మరొక చిత్రాన్ని నిర్మించినాసరే; చింతామణిగా ఆమె విజేత అయినాసరే కాకపోయినాసరే;— ఆమె ఇచ్చ నెరవేరడమే ఆమెకి కావాలి. చింతామణిగా భానుమతి నటించగలదా లేదా అన్నది ప్రశ్న కాదు. ఇది భానుమతి సంస్థ, ఇది భానుమతిచిత్రం! భానుమతికోసమే చింతామణి!

◆ ◆ ◆

**దామరమడుగు కోటయ్య. ఈపూరు.**

ప్ర: రాజకీయాలనుగురించి ప్రశ్నలు పంపిస్తే మీరు సమాధానం ఇవ్వడంలేదేం?

జ: చిత్రజగత్తుకి రాజకీయాలతో ప్రమేయం లేదనీ, ఉండదనీ మీరు గ్రహించాలి.

◆ ◆ ◆

**ఈ. కృష్ణారెడ్డి. నెల్లూరు.**

ప్ర: నాగయ్య, కృష్ణవేణులు 'కుమ్మరి మొల్ల' చిత్రాన్ని నిర్మించాలని ప్రయత్నంచేశారు. అది అంతేనా?

జ: అది ఇద్దరికుల బారసాలనాటి యత్నం. కాలాలు మారాయి.

◆ ◆ ◆

**యం. గోపాలయ్యచౌదరి నెల్లూరు.**

ప్ర: "కినిమా" పత్రిక ముగించుటకు కారణం యేమిటి?

జ: ఆ పత్రిక ఆఖరు సంచికలోని సంపాదకీయాన్ని చదవండి.

◆ ◆ ◆

ప్ర: సినీనటి కృష్ణకుమారికి వివాహమైనదా?

జ: పెళ్లికిచ్చేలోకి యింకా కృష్ణ వప్పలేదు.

◆ ◆ ◆

**యస్ యస్. నారాయణ విజయవాడ**

ప్ర: నాటి ఒక సినిమాతారని పెళ్లిచేసుకోవాలని ఉంది. ఏమంటారు?

జ: నిరభ్యంతరంగా పెళ్ళిచేసుకొని సుఖంగా కాలక్షేపం చేయండి. అయితే మిమ్మల్ని పెళ్ళాడ్డానికి సిద్ధపడే సినిమాతార ఉంటుందా అని?

◆ ◆ ◆

ప్ర: నాగయ్య, రంగారావు, సి. యస్. ఆర్. ముక్కామల - వీళ్ళలో యెవరు కేరక్టర్ ఏక్టర్.

జ: మీ ఊరు సినిమాహాల్సులో బేలట్ నడిపి నిర్ణయించడం మంచిదికదూ?

◆ ◆ ◆

**సి. విష్ణువర్ధనరావు గూడూరు.**

ప్ర: హరిశ్చంద్ర చిత్రంగురించిన వివరాలు వ్రాయండి.

జ: రెండు హరిశ్చంద్రలు నిర్మించబడతాయి. యన్. టి. రామారావు హరిశ్చంద్రుడు, లక్ష్మీరాజ్యం చంద్రమతి - యం. జి. రామచంద్రరావు మరో హరిశ్చంద్రుడు, జి. వరలక్ష్మి చంద్రమతి. ఈ హరిశ్చంద్ర చిత్రం సంగతులు అన్నీ 'కప్పలతక్కెడ' వ్యవహారంగా ఉన్నాయి. వివరాలు ఒక రూపుకి రావడానికి యింకా కొంతకాలం పడుతుంది - వెయిట్.

◆ ◆ ◆

**ఎ. వి. రమణ కర్నూలు.**

ప్ర: దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీరంగం శ్రీనివాసరావు, ఆత్రేయ, ఆరుద్ర, అనిశెట్టి, పినిశెట్టి, రావూరు, తాపీ ధర్మారావు నాయుడు, సముద్రాల, సముద్రాల జూనియర్ ఇత్యాది మహానుభావులంతా చిత్రరచనా వ్యాసంగంలో తలమునకలై ఉన్నారు కదా! స్వతంత్రరచనల్ని ఇచ్చి - తెలుగువాడి కీర్తిపతాకల్ని నిలబెట్టలేరా?

జ: నిర్మాత చిత్రసీమలో సార్వభౌముడంతటివాడు. ఈ మకుటంలేని మాంధాత ముందు - కథానికావక్రవక్త అయినా సరే, సంగీతకళా తపస్వి అయినా సరే, నృత్యాచార్యుడైనా సరే తలవొగ్గి సంచరించాల్సిందే.

* * *

**కె. వి. రాధ కావలి.**

ప్ర: రాజనాలలోచన, కుచలకుమారి ఈ యిద్దరు అంత చిన్నవయస్సు కాలంలో ఎలా పైకిరాగలిగారు?

జ: జాతకఫలం!

* * *

ప్ర: గులేబకావళి చిత్రంలో రాజకుమారి, జి. వరలక్ష్మిల వస్త్రాలు, ఫోటోలు, పోజ్లు - చాలా 'సెక్సీ'గా ఉన్నాయి - ఎందుకని?

జ: 'సెక్స్' ప్రదర్శన ధనరాసుల్ని కుమ్మరిస్తుందనీ నిర్మాతభావన!

* * *

**ఏ. వెంకటరెడ్డి, నెల్లూరు.**

ప్ర: మంచము, కంచము ఇల్లాలికి నాలుగు. సినిమాతారలో?

జ: ఈ రెండూ జీవితాంతంవరకూ అమరుతాయంటే - యీనాడు చాలామంది సినిమాతారలు ఇల్లాళ్ళుఅయిపోడానికి "సై" అంటారు.

* * *

**సోమశేఖరరావు విజయవాడ.**

ప్ర: నాటకానికీ - సినిమాకీ వున్న ముఖ్య భేదమేమిటి?

జ: రచయిత మేధాశక్తి, నటకులలోని టేలెంటూ నాటకాన్ని నడుపుతాయి. చలనచిత్ర సాంకేతిక విజ్ఞానం - రచయిత మేధనీ, నటకుల టేలెంట్సునీ నడుపుతుంది.

* * *

**యం. వి. కృష్ణారావు అనంతపురం.**

ప్ర: 'రంగూన్‌రౌడీ' నాటకాన్ని - కె. వి. రెడ్డి దర్శకత్వంలో చిత్రంగా నిర్మించినట్లయితే విజయావార్లు మరో బాక్సాఫీసు చిత్రాన్ని అందించినట్లే అంటాను - ఏమంటారు?

జ: విజయావారేకనా తియ్యకపోయినా — నాటకచిత్రాల నిర్మాత, దర్శకుడూ అయిన కె. నాగేశ్వరరావు కసీమని తీసేయవచ్చు. రంగూన్‌రౌడీ నాటకం వారి కొలువులో వున్నారుగా!

* * *

**సి. విశ్వేశ్వరరావు నెల్లూరు**

ప్ర "ప్రపంచం" చిత్రాన్ని నిర్మించిన మూవాస్ — ప్రేక్షకులకి యిస్తానన్న బహుమతుల్ని గురించి యింతవరకూ మాట్లాడకుండా వుండడంలో వుద్దేశం యేమిటి? బహుమతులిస్తానని పత్రికలలో ప్రకటించి ఇలా చేయడాన్ని మీరు సమర్థిస్తారా? లక్షరూపాయల బహుమతులు కేవలం స్టంట్ ప్రకటనయేనా?

జ: మూవాస్ లాంటివారు ఇలా ప్రవర్తించడం హేయం అనే చెప్పాలి. ఇలా ప్రేక్షకుల్ని మోసగించడం నీచం. ఈ విషయమై విచారించి మరోసారి వ్రాస్తాను.

